క్లుప్తంగా

గుడిబడిలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి)లో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని సెంటర్ కోఆర్డినేటర్ కుంట రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు కారణాల వల్ల చదువుకు దూరమైన వారు, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదవ తరగతిలో అడ్మిషన్ల కోసం టీసీ లేదా జనన ధ్రువీకరణ పత్రం, ఇంటర్‌లో ప్రవేశానికి పదవ తరగతి లాంగ్ మెమో, ఆధార్‌కార్డు, రెండు పాస్‌ఫోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకుని రావాలని సూచించారు.

పుస్తకాల బహూకరణ



హసన్‌పర్తి: హసన్‌పర్తిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు పలు పుస్తకాలను బహూకరించారు. పాఠశాల గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ



హన్మకొండ అర్బన్: నగరంలోని పెద్దమ్మగడ్డలోని పాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి వరంగల్ జిల్లా రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయీస్ సోషల్ సర్వీస్ క్లబ్ సభ్యులు గురువారం బూట్లు పంపిణీ చేశారు. పాఠశాలలోని 75 మంది విద్యార్థులకు సుమారు రూ.20 వేల విలువగల బూట్లను అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్లు మార్గం కుమారస్వామి, కె.నరసింహారెడ్డి, అశోక్, సురేష్, పి.విజయ, రేణుకాదేవి, రాజేశ్వరమ్మ, వీరభద్రయ్య, వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి ఆర్థిక సాయం



హసన్‌పర్తి: నగరంలోని మానసిక దివ్యాంగుల ఆశ్రమానికి జిల్లా ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వీసం కర్ణాకర్‌రెడ్డి, దేవస్థాన ధర్మకర్త శ్రీనివాస్, మాజీ డైరెక్టర్లు గణపతిరెడ్డి, రమేష్, కుమారస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు మురళి, జన్ను కిషన్, తోట కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు సన్మానం



వరంగల్ లీగల్: హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ సన్మానించారు. బార్ అసోయేషన్ కార్యాలయానికి గురువారం వచ్చి నూతనంగా ఎన్నికైన న్యాయవాదుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వై.శ్యామ్‌సుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.శ్రీధర్‌రెడ్డి, జిల్లా కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన ఎస్.శ్రీనివాస్‌కు జ్ఞాపిక అందజేసి అభినందించారు.

వారధిగా యూ బ్లడ్ యాప్



హన్మకొండ: రోగికి రక్తదాతలకు మధ్యన యూ బ్లడ్ యాప్ వారధిగా పని చేస్తుందని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గోపు మత్యాస్ రెడ్డి అన్నారు. హనుమకొండ హౌసింగ్ బోర్డు కాలనీలోని సెయింట్ పీటర్స్ పబ్లిక్ స్కూల్‌లో యూ బ్లడ్ యాప్‌పై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం అవసరమున్న వారు యూ బ్లడ్ యాప్ ద్వారా సులభంగా సేకరించుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ గోపు సునీతారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సునీల కమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

వరంగల్ చౌరస్తా: మహిళల రక్షణ, చట్టాలు, సఖి సేవలపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని లీగల్ కౌన్సిలర్ శోభారాణి అన్నారు. వరంగల్ అబ్బనికుంటలో గురువారం జరిగిన సఖి సేవలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల సమస్యలు, బాలికల ఇబ్బందులు, హక్కులు, మహిళా రక్షణ చట్టాలు, బాలబాలికల రక్షణ చట్టాలు, పోక్సో యాక్ట్, బాల్య వివాహ నిషేధిత చట్టాలపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని శోభారాణి సూచించారు. ముఖ్యంగా గృహహింస వేధింపులు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా వంటి సమస్యలతో వేధింపులు, ప్రేమ పేరుతో నిత్యం వేధింపులకు మహిళలు, బాలికలు గురవుతున్నారని తెలిపారు. అలాంటి బాధితులు 181, 1098, 100, 0870 – 3571832 నంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందాలని కోరారు.



అవగాహన కల్పిస్తున్న శోభారాణి



హసన్‌పర్తి: మాట్లాడుతున్న వినీల

సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

హసన్‌పర్తి: సఖి కేంద్రం అందిస్తున్న సేవలను బాధిత మహిళలు, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కేస్ వర్కర్ వి.వినీల సూచించారు. సఖి వన్‌స్టాప్ కేంద్రం హనుమకొండ ఆధ్వర్యంలో గుండ్ల సింగారంలో సఖి సేవలపై మహిళలకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వినీల మాట్లాడుతూ పలు రకాల వేధింపులకు గురయ్యే బాధిత మహిళలు, బాలికలు 0870 - 2452112, 181 నంబర్లను సంప్రదించాలని కోరారు. బాధితులకు పోలీస్, న్యాయ, వైద్య సేవలు అందించనున్నట్లు వివరించారు. పారా మెడికల్ సరిత, సీఓ సునీల్, ఆర్పీ రజనీ పాల్గొన్నారు.

‘డీపీఎస్’ గుర్తింపు రద్దు చేయాలి



హన్మకొండ: ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

హన్మకొండ: రాష్ట్రంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థల గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 12న వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా విద్యార్థి సంఘల నాయకులు, వివిధ వామపక్ష పార్టీ, ప్రజాసంఘాల నాయకులపై ఖమ్మంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం జరిపిన భౌతిక దాడిని నిరసిస్తూ హనుమకొండలోని అదాలత్ కూడలిలో గురువారం రాస్తారోకో చేసి ఆ స్కూల్ యాజమాన్యం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహరావు, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ సత్యనారాయణ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సతీష్, ఏఐఎఫ్‌డీఎస్ నాయకురాలు మాస సావిత్రి, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకులపై లాఠీచార్జ్ అమానుషం

కరీమాబాద్: విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అమానుషమని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శరత్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, ఏఐఎస్‌బీ జిల్లా కన్వీనర్ రోహిత్, పీడీఎస్‌యూ నాయకులు అర్జున్, శశి అన్నారు. హైదరాబాద్‌లో విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసుల లాఠీచార్జ్‌ను నిరసిస్తూ రంగశాయిపేట జంక్షన్‌లో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నా ఇప్పటి వరకు పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎండీ.ఫుర్కాన్, మహేష్, రంజిత్, యశ్వంత్, వంశీ, సుక్రిత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తిస్తాం

హసన్‌పర్తి: గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయపరమైన సమస్యలను బీజేపీ ఎమ్మెల్యేల దార్వా అసెంబ్లీలో లేవనెత్తిస్తామని బీజేపీ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్ భరోసా ఇచ్చారు. హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన శిబిరాన్ని వారు గురువారం సందర్శించి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్పొరేటర్ శివకుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మాధవి, సురేందర్, మధుసూదన్, బుచ్చిరాములు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించాలి

జీపీ కార్మికులను క్రమకబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. దీక్ష శిబిరాన్ని రమేష్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కాగా, కళ్లకు గంతలతో కార్మికులు వినూత్న నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మడల కన్వీనర్ పుల్లా అశోక్, నాయకులు చాతల్ల సదానందం, రమేష్, శివ, సాంబయ్య, రేణుక, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే, దీక్షా శిబిరాన్ని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, తదితరులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు.



సంఘీభావం తెలుపుతున్న రావు పద్మ, శ్రీధర్

మందుబాబులకు అడ్డా.. నక్షత్రశాల



మాట్లాడుతున్న కుసుమ సతీష్

వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయ ఆవరణలోని నక్షత్రశాల.. మందు బాబులు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్‌బాబు ఆరోపించారు. ఈమేరకు హిందుజా ప్రతాపరుద్ర నక్షత్రశాలను బీజేపీ నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ చేతగానితనం కారణంగా వరంగల్ నక్షత్రశాల నిర్లక్ష్యానికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బైరి శ్యామ్‌సుందర్, గోండా లక్ష్మణ్, మహేందర్, వీరస్వామి, ఒంటెల ప్రసాద్, తుమ్మ రమేష్, కుసుమ శ్రీను పాల్గొన్నారు.

పెరిగిన ధరలు తగ్గించాలని నిరసన

వరంగల్ చౌరస్తా: పెరిగిన నిత్యావసర వస్తువులు, ముఖ్యంగా కూరగాయల ధరలను తగ్గించకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటికి సాగనంపుతామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కార్యదర్శి నలింగంటి రత్నమాల విమర్శించారు. పెరిగిన కూరగాయల ధరలను తగ్గించాలని వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో కూరగాయల దండలను మెడలో వేసుకొని గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేరళలోని రేషన్ షాపుల్లో ఇచ్చినట్లుగా 14 రకాల నిత్యావసర సరుకులను అన్ని రాష్ట్రాల్లో ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాస్తారోకోలో 5వ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.రేణుక, టి.భవాని, ఎం.సునీత, సుభద్ర, రాజేశ్వరి, ప్రీతి, శారద, రాజక్క, రాజకళ పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఐద్వా నాయకులు

ప్రజల ఆకాంక్ష మేరకు వ్యాగన్ పరిశ్రమ



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మారావు

కాజీపేట: జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం.. వేలాది మందికి ఉపాధి కల్పించడానికి వ్యాగన్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు వివరించారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తిగా రైల్వే ఆధీనంలో వ్యాగన్లు తయారు చేసేలా రూ.540 కోట్లను పీఎం మోదీ మంజూరు చేశారని గుర్తుచేశారు. సమావేశంలో జిల్లా బీజేపీ నాయకులు జలగం రంజిత్, నార్లగిరి రామలింగం, ఎండీ.చాంద్ పాషా, మేకల శ్రావణ్ కుమార్, ఎ.కుమారస్వామి, పొనగాటి వెంకట్రావ్, రాజమహేంద్రన్, గడ్డం మహేందర్, సురేష్, శివ పాల్గొన్నారు.

అభినవ్ భాస్కర్‌కు సన్మానం



అభినవ్‌భాస్కర్‌ను సన్మానిస్తున్న నాయకులు

హన్మకొండ అర్బన్: కాకతీయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందిన కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్‌ను టీఎన్జీవోస్ నాయకులు గురువారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ అభినవ్‌భాస్కర్ రాజకీయ రంగంలో కార్పొరేటర్‌గా వినూత్న పంథాలో ముందుకు సాగుతూనే, ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్, సర్వోదయ మిత్ర మండలి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని కొనియాడారు. అలాగే, ఉన్నత విద్యలో సైతం ఉత్తమ స్థానానికి చేరుకోవడం అభినందనీయమన్నారు. టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబయ్య పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐది కీలకపాత్ర

కాజీపేట: దేశంలో ఆహార భద్రతతో పాటు పోషకాహార భద్రత కల్పించడంలో భారత ఆహార సంస్థది కీలకపాత్ర అని ఎఫ్‌సీఐ ఏజీఎం సుమిత్ చక్రవర్తి అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ వేడుకలను కాజీపేట డివిజన్ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు.

16న పేరిణి నృత్య మహోత్సవం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న చీఫ్‌విప్, తదితరులు

హన్మకొండ కల్చరల్: పేరిణి నృత్య మహోత్సవంలో నగర ప్రజలు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కోరారు. నాట్య గురువు పద్మశ్రీ నటరాజ రామకృష్ణ శత జయంతి సందర్భంగా ఈనెల 16న ఆదివారం సాయంత్రం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా కళా సాంస్కృతిక శాఖ, హనుమకొండ నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ‘బంగారు తెలంగాణలో పేరిణి నృత్య మహోత్సవం - 2023’ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా హనుమకొండలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో మహోత్సవ వాల్‌పోస్టర్లను చీఫ్‌విప్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పేరిణి నృత్య గురువులు గజ్జెల రంజిత్, చాతరాజు నవ్యజ, సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్, కళాకారులు శ్రీజ, గురుదేవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్ -3 విజయవంతం కావాలి

రామన్నపేట: దేశం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రోగ్రాం చంద్రయాన్ -3 విజయవంతం కావాలని ప్రతీ భారత పౌరుడు ప్రార్థించాలని ఏవీవీ కళాశాల భుజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు కామన్ ఇండియా – మన శాస్త్రజ్ఞులకు బాసటగా నిలవాలనే కార్యక్రమాన్ని కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భుజేందర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రయాన్ -3 విజయవంతం అయితే ప్రపంచ దేశాలకు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత దేశం పెద్దన్న పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యాపకులు ఎన్.సంజీవ, డాక్టర్ అనిత, శ్రీధర్, శ్రీనివాస్, స్వప్న, చండీశ్వర్, డాక్టర్ సుధాకర్, సీనియర్ వలంటీర్లు అశోక్, కార్తీక్ పాల్గొన్నారు.



చంద్రయాన్ విజయవంతం కావాలని కోరుకుంటున్న విద్యార్థులు, అధ్యాపకులు

స్వప్రయోజనాలకు బీఆర్‌ఎస్ ఆరాటం

కాజీపేట: ప్రజల అవసరాలను గాలికి వదిలి స్వప్రయోజనాల కోసమే బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు ఆరాట పడుతున్నారని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి విమర్శించారు. కాజీపేట పట్టణంలోని 63వ డివిజన్ వివేకానంద కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని మహిళలు వేడుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీ, రజాలీ, సత్యవరం మధుకర్, కె.నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న రాఘవరెడ్డి

కాజీపేట జీఆర్పీ స్టేషన్ తరలింపు



కాజీపేటలోని జీఆర్పీ స్టేషన్

కాజీపేట రూరల్: కాజీపేట గవర్నమెంట్ రైల్వే పోలీస్ (జీఆర్పీ) స్టేషన్‌ను ఇతర రైల్వే కార్యాలయాల భవనంలోకి తరలించేందుకు రైల్వే అధికారులు మూడు రోజుల నుంచి ఏర్పాట్లు చేస్తున్నారని జీఆర్పీ పోలీసులు గురువారం తెలిపారు. 20 ఏళ్ల నుంచి ప్రస్తుత కాజీపేట జీఆర్పీ పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో అసౌకర్యాల నడుమ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పోలీస్‌స్టేషన్ భవనం అరకొర సౌకర్యాలతో పాటు వర్షాకాలంలో భవనం కురుస్తుంది. ఇదిలా, ఉండగా కాజీపేట రైల్వే స్టేషన్ భవన సముదాయం విస్తరణలో భాగంగా జీఆర్పీ పోలీస్‌స్టేషన్ కార్యాలయాన్ని వేరే చోటుకు తరలించాలని అధికారులు నిర్ణయించారు. ప్రయాణికులకు భవనం అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు పలువురు సూచించారు.

సంక్షిప్తంగా

బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా ఉదయ్‌కిరణ్

కరీమాబాద్: బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా అంబాల ఉదయ్‌కిరణ్ నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం నియామక ఉత్తర్వులు అందజేశారు.

బడిబయటి పిల్లల గుర్తింపు

విద్యారణ్యపురి: రాజస్థాన్ నుంచి వలసవచ్చి హనుమకొండ జిల్లా పరిషత్ ఎదురుగా చిరువ్యాపారం చేసుకుంటూ రోడ్డు పక్కన ఉంటున్న కుటుంబానికి చెందిన ఐదుగురు బడిబయటి చిన్నారులను జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు శ్రీనివాస్, రాధ, సుబేదారి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి గుర్తించారు. ఈమేరకు వారి తల్లిదండ్రులతో మాట్లాడి సుబేదారిలోని ప్రభుత్వ పాఠశాల గురువారం ప్రవేశం కల్పించారు.

పాత పెన్షన్ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్ స్పోర్ట్స్: ఈనెల 21వ తేదీన హనుమకొండకు చేరుకోనున్న పాత పెన్షన్ సంకల్ప యాత్రలో యువజన, క్రీడల శాఖ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని డీవైఎస్‌ఓ అశోక్ కోరారు. ఈమేరకు హనుమకొండలోని ఇండోర్ స్టేడియంలో సంకల్ప యాత్ర పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పింఛన్ సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో 33 జిల్లాలో సంకల్ప యాత్ర కొనసాగుతోందని వివరించారు. అందులో భాగంగా ఈనెల 21న జిల్లాకు యాత్ర చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు జీవన్, సెక్రటరీ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

మడికొండ: 64వ డివిజన్ టేకులగూడెంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. పైపులైన్ ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయనున్నట్లు వివరించారు. ఈమేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, పోలెపాక రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల వద్ద కాంట్రాక్టు లెక్చరర్ల ధర్నా

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ నాయకులు కోరారు. ఈమేరకు హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. జేఏసీ కో చైర్మన్ జరుపుల చందూలాల్, బాధ్యులు దామెర భిక్షపతి, ఉషారాణి, శ్రీదేవి, సహీదా ఫర్వీన్, శ్రీలత, రవీందర్, ప్రసాద్, స్వామి, శ్రీనివాస్, కొమురయ్య, సరిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆధ్వర్యంలో డ్రెయినేజీ నిర్మాణం

కాజీపేట అర్బన్: గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్‌లోని హంటర్‌రోడ్డులోని వెంకటేశ్వర కాలనీలో కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రెయినేజీ నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈమేరకు నిర్మాణ పనులను కార్పొరేటర్ మామిండ్ల రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కిషోర్‌కుమార్, ప్రభాకర్, కుమార్‌స్వామి పాల్గొన్నారు.

వ్యాస మహర్షిగా సాయిబాబా దర్శనం

కాజీపేట: శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని షిర్డీ సాయిబాబా విగ్రహాన్ని వ్యాస మహర్షిగా గురువారం ప్రత్యేకంగా అలంకరించారు. ఆషాఢ బహుళ ఏకాదశి వేడుకలను పురస్కరించుకుని ఆలయ వ్యవస్థాపకుడు అయినవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో బాబా ఉత్సవాలను జరిపించారు. వ్యాస మహర్షి రూపంలో ఉన్న బాబాను భక్తులు దర్శించుకున్నారు.

బహుజన విద్యార్థి గర్జన కరపత్రం విడుదల

కేయూ క్యాంపస్: ఈనెల 20న హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో బహుజన విద్యార్థి గర్జన సభ నిర్వహించనున్నట్లు బీఎస్పీ వరంగల్ రీజియన్ సెక్రటరీ కన్నం సునీల్ తెలిపారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద కరపత్రాలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని పాలకులు సంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు. కాగా, విద్యార్థి గర్జనకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ హనుమకొండ ఇన్‌చార్జ్ బొల్లంపెల్లి సారయ్య, జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు, జనరల్ సెక్రటరీ ఒంటేరు చక్రీ, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్, బాధ్యులు దరిగి ధనరాజ్, కందుకూరి కిషోర్, శంకర్, పరకాల ఇన్‌చార్జ్ సాంబయ్య, జలేందర్, స్వాతి, రాధిక, ప్రియ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పార్టీ బాధ్యులు

టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలి

హన్మకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లాలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని పార్టీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఇటీవల నియమించిన టీడీపీ వరంగల్ పార్లమెంటరీ కమిటీ ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమాన్ని హనుమకొండ సుబేదారిలోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించారు. ముందుగా పార్టీ పార్టీ పతాకాన్ని పార్టీ పార్లమెంటరీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే బండి పులయ్య ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ వరంగల్ పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు అర్షనపల్లి విద్యాసాగర్ రావుతో పాటు కమిటీ సభ్యులతో జక్కిలి ఐలయ్య యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజు నాయక్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హనుమకొండ సాంబయ్య, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వెంకటరాజం, నాయకులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న పార్టీ బాధ్యులు

కేయూ వీసీకి మాజీ వీసీ అభినందనలు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీకి న్యాక్ ఏప్లస్ గ్రేడ్ వచ్చిన నేపథ్యంలో కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్‌ను శాతవాహన యూనివర్సిటీ మాజీ వీసీ, కేయూ ఎకనామిక్స్ రిటైర్డ్ ప్రొఫెసర్ మహ్మద్ ఇక్బాల్‌అలీ గురువారం కలిసి అభినందించారు. అలాగే, వీసీ రమేష్‌కు కేయూ ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఎంఎస్ఏ) ఆధ్వర్యంలో బుద్ధుడి ప్రతిమ అందజేశారు. ఏఎంఎస్ఏ కేయూ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య, ప్రొఫెసర్ వరలక్ష్మి, డాక్టర్ తిరుమలాదేవి తదితరులు పాల్గొన్నారు.



కేయూ వీసీ రమేష్‌ను అభినందిస్తున్న మాజీ వీసీ ప్రొఫెసర్ ఇక్బాల్‌అలీ